News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :179 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 16, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ఐదేళ్ల తర్వాత మళ్లీ స్వాతంత్ర్యం

వైకాపా పాలనలో ప్రజలు స్వేచ్ఛ కోల్పోయారు
దాన్ని తిరిగి అందించేందుకు కట్టుబడి ఉన్నాం
జీవన ప్రమాణాలు పెంచేలా ప్రభుత్వ విధానాలు
అక్టోబరు 2న 'స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047'
'సింపుల్ గవర్నమెంట్- ఎఫెక్టివ్ గవర్నెన్స్' మా విధానం
78వ స్వాతంత్ర్య దినోత్సవంలో సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

రాజ్యాంగం ఎంత మంచిదైనా.. అమలు చేసేవాడు మంచివాడు కాకపోతే అది చెడు ఫలితాలే ఇస్తుంది. రాజ్యాంగం మంచిది కాకపోయినా అమలు చేసేవాడు మంచివాడైతే మంచి ఫలితాన్ని ఇస్తుందని డా. బీఆర్ అంబేడ్కర్ అన్నారు. అయితే రాజ్యాంగంతో పాటు ఇప్పుడు పాలకులూ మంచివారే కాబట్టి ప్రజలకు నూటికి నూరుశాతం మంచే జరుగుతుంది.
చంద్రబాబు






# రైతన్నలకు రుణవిముక్తి

## 27 రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లో రూ.18 వేల కోట్ల జమ

- మాట తప్పలేదు.. మడమ తిప్పలేదు
- సవాల్ చేసిన హరీశ్‌రావు రాజీనామా చేయాలి
- లేదంటే అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలి
- 2026 పంద్రాగస్టులోపు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రూ.2 లక్షల వరకు మాఫీ చేయడం ద్వారా రైతులను రుణవిముక్తులను చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ వేదికగా రైతులకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. 2026 పంద్రాగస్టులోపు సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి.. ఖమ్మం జిల్లాలోని ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. గురువారం సీతారామ ఎత్తిపోతల పథకం పంపుహౌస్‌లను ప్రారంభించిన అనంతరం ఖమ్మం జిల్లా వైరాలో 'సాగుకు జీవం-రైతుకు ఊతం' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు.

వివరాలు 2లో..




గోల్కొండ కోటలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

## ప్రపంచ ముఖద్వారంగా తెలంగాణ

### ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ వర్సిటీతో విప్లవాత్మక మార్పులకు మలుపు

ప్రీప్రైమరీ స్కూల్స్ గా అంగన్ వాడీలు
విద్యాకమిషన్ ఏర్పాటు చేయబోతున్నం
త్వరలోనే రైతు భరోసా అందిస్తం
డ్రగ్స్ నియంత్రణ కోసం టీఎస్ న్యాబ్ బలోపేతం
ఈ ఏడాది నుంచి కూలీలకు రూ. 12 వేలు
గోల్కొండ కోటపై జాతీయ జెండా ఎగురవేసిన సీఎం

వివరాలు 2లో..

## మహిళలపై నేరాలకు కఠిన శిక్షలు



### మత వివక్ష అంతానికి సెక్యులర్ సివిల్ కోడ్

బంగ్లాదేశ్‌లోని హిందువులపై ప్రజల్లో ఆందోళన
2036లో ఒలింపిక్స్ నిర్వహణకు సన్నద్ధం
భారత్ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం
ఎర్రకోటపై జెండాను ఎగురవేసిన ప్రధాని మోదీ

వివరాలు 2లో..

## బాధ్యతను గుర్తు చేసుకునే రోజు ఇది

- కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం
- పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పతాకావిష్కరణ
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించిన పవన్



వేలాది అమరుల త్యాగాల ద్వారా వచ్చిన స్వాతంత్ర్యం ఈరోజు వేడుకగా జరుపుకుంటున్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అయితే, వేడుకలు జరుపుకుని ఆనందించడం సరిపోదని, ప్రతీ ఒక్కరూ దేశం పట్ల తమ బాధ్యతను గుర్తుచేసుకోవాల్సిన రోజు ఇది అని చెప్పుకొచ్చారు. ఈమేరకు కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన

వివరాలు 2లో..



## ప్రతి ఒక్కరం బతికేది జానెడు పొట్టకోసమే

- ఏపీలో అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం
- గుడివాడలో పేదలతో కలిసి భోజనం చేసిన చంద్రబాబు, భువనేశ్వరి
- ఇది శాశ్వతంగా కొనసాగించే కార్యక్రమం కావాలని చంద్రబాబు ఆకాంక్ష
- విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి
- మంచి పని కోసం ఖర్చుపెడితే భగవంతుడి ఆశీస్సులు ఉంటాయని వెల్లడి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు దంపతులు అన్న క్యాంటీన్ లో భోజనాలు వడ్డించారు. పేదలతో కలిసి భోజనం చేశారు. పేదలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

వివరాలు 2లో..

### సూపర్ సిక్స్ హామీలకు కట్టుబడి ఉన్నాం..

## మడమతిప్పేది లేదు




- గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్
- తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలుచేస్తామని హామీ
- అనవసరమైన నిబంధనలతో పథకాలు కట్ చేయబోమని స్పష్టీకరణ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల పనులను ప్రారంభిస్తామన్న మంత్రి
- గుంటూరులో భూగర్భడ్రైనేజి త్వరలో పూర్తి చేస్తామంటూ వ్యాఖ్య
- మంగళగిరి-తాడేపల్లిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేస్తామని వెల్లడి
- మంగళగిరిలో జ్యుయలరీ పార్కు, వీవర్స్ క్లస్టర్ ఏర్పాటు చేస్తామన్న లోకేశ్

### ఏపీ, తెలంగాణ చరిత్రలో ఇంత దిక్కుమాలిన

## ముఖ్యమంత్రి ఎవరూ లేరు

- రుణమాఫీ పచ్చి అబద్ధమని తెలిశాక రాజీనామా చేయాల్సింది ఎవరని ప్రశ్న
- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయికి తగినట్లుగా మాట్లాడటం లేదన్న హరీశ్ రావు
- రేవంత్ చేసిన తప్పుకు తెలంగాణపై ఆగ్రహం వద్దని దేవుళ్ల వద్దకు వెళ్లి ప్రార్థిస్తానని వ్యాఖ్య

వివరాలు 2లో..



## వీపు చింతపండు చేస్తాం



- ఎక్కడ చూసినా రేవంత్ సోదరులే కనిపిస్తున్నారన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసిందని విమర్శ
- బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవాల్సిన ఖర్మ తమకు లేదని వ్యాఖ్య

వివరాలు 2లో..







## లిఖిత్ చంద్రాదిత్యను అభినందించిన

# స్కూల్ ప్రిన్సిపాల్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఖమ్మం బ్యాంక్ కాలనీ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ మురళి మోహన్ భూక్య లిఖిత్ చంద్రాదిత్య ను అభినందించారు. రోలింగ్ స్కేటింగ్ పోటీ లో మొట్ట మొదటి ప్రయత్నంలో రాష్ట్ర స్థాయి సిల్వర్ మెడల్ రెండవ ప్రయత్నం లో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీల వరకు వెళ్లి వచ్చిన గిరిజన కుటుంబంలో పుట్టి చదువు తో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్న నాల్గోవ తరగతి చదువుతున్న భూక్య లిఖిత్ చంద్రాదిత్య ను స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకుని అభినందించారు. ఇలాంటి పతకాలు మరెన్నో సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ లిఖిత్ ను క్రీడల వైపు ప్రోత్సహించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, స్కూల్ టీచర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు రోలింగ్ స్కేటింగ్ లో మొట్ట మొదటి ప్రయత్నం లో రాష్ట్ర స్థాయి సిల్వర్ మెడల్,రెండవ ప్రయత్నం లో రాష్ట్ర స్థాయి గోల్డ్ సాదించే విదంగా తీర్చిదిద్దిన కోచ్ కె.సురేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఐదేళ్ల తర్వాత మళ్లీ స్వాతంత్ర్యం

రాష్ట్ర ప్రజలకు ఐదేళ్ల తర్వాత మళ్లీ స్వాతంత్ర్యం లభించిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. వైకాపా పాలనలో ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను తిరిగి అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తామని ప్రకటించారు. 'సూపర్ సిక్స్' హామీల్లో ఇప్పటికే కొన్నింటికి శ్రీకారం చుట్టామని, మిగతావీ త్వరలోనే అమలు చేస్తామన్నారు. తమ ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలు, విధానాలు ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ఉంటాయని తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'వికసిత భారత్-2047' ప్రయాణంలో భాగస్వామి కావటానికి ఏపీ సిద్ధంగా ఉందని అన్నారు. గాంధీ జయంతి నాడు 'స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047'న విడుదల చేయనున్నామని చెప్పారు. 15 శాతం వృద్ధిరేటు సాధించటమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "సింపుల్ గవర్నమెంట్- ఎఫెక్టివ్ గవర్నెన్స్' విధానంతో పాలన అందిస్తున్నాం. అయిదేళ్లలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ తిరిగి పొందేందుకు చర్యలు చేపట్టాం. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థలను 100 రోజుల ప్రణాళికతో క్రియాశీలకం చేస్తున్నాం" అని చెప్పారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలివి..

**తరలిపోయిన కంపెనీలకు తిరిగి తీసుకొస్తాం..**

గత ప్రభుత్వ టెర్రరిజంతో తరలిపోయిన కంపెనీలను, పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాం. రాబోయే వంద రోజుల్లో పారిశ్రామిక, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్, ఐటీ అండ్ క్లౌడ్, టెక్స్టైల్, పర్యాటకానికి నూతన విధానాలు తీసుకొస్తాం. 100 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం.

సౌర-పవన-పంప్డ్-బ్యాటరీ-బయోఎనర్జీలతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ హబ్‌కు నాంది పలుకుతాం.

వంశధార-నాగావళి-గోదావరి-కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం మా ప్రభుత్వం విధానం. గత ప్రభుత్వ అసమర్థ నిర్ణయాల వల్ల పోలవరంలో రూ. 436 కోట్ల వ్యయంతో నిర్మించిన డయాఫ్రం వాల్ దెబ్బతిన్నది. కొత్తది నిర్మించేందుకు రూ. 990 కోట్లు కావాలి. కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఎన్డీయే ప్రభుత్వ హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తాం. పరేడ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఒక్క ఛాన్స్ పేరుతో కనీవినీ ఎరుగని విధ్వంసం**

ఒక్క ఛాన్స్ పేరుతో 2019లో అధికారంలోకి వచ్చిన పాలకులు కనీవినీ ఎరుగని విధ్వంసం సృష్టించడంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. విభజన కంటే కూడా 2019-24 మధ్య జరిగిన రివర్స్ పాలన వల్లే రాష్ట్రం ఎక్కువగా నష్టపోయింది.

గత ప్రభుత్వ అసమర్థ విధానాలతో రాష్ట్ర అప్పులు రూ. 9.74 లక్షల కోట్లకు చేరుకున్నాయి. తలసరి అప్పు రూ. 74,790 నుంచి రూ. 1,44,336కు పెరిగింది. తలసరి ఆదాయం 13.2 శాతం నుంచి 9.5 శాతానికి తగ్గింది.

**త్వరలో 'మీ భూమి.. మీ హక్కు'**

గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎన్నడూ లేని స్థాయిలో భూకబ్జాలు, దోపిడీలతో పాటు రికార్డుల మార్పు, రీ సర్వే వంటి వాటితో ప్రజలు తీవ్ర క్షోభ అనుభవిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలోని భూబాధితుల కోసం 'మీ భూమి-మీ హక్కు' పేరుతో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించాం. గత ప్రభుత్వ ఇసుక దోపిడీపై సీఐడీ విచారణ జరిపిస్తాం. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇసుక ఆర్డర్ చేసుకుని పొందే వెసులుబాటు కల్పిస్తున్నాం. రాబోయే రోజుల్లో మరింత పకడ్బందీగా ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తాం.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో అమరావతి కోసం రూ.15 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం, పోలవరం నిర్మాణానికి హామీ, వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ వంటివి ప్రకటించినందుకు కూటమి తరఫున ధన్యవాదాలు.

**బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల పథకాల పునరుద్ధరణ**

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు గతంలో ఇచ్చిన ఆదరణ, ముందడుగు, చైతన్యం, రోష్నీ వంటి పథకాలు పునరుద్ధరిస్తాం.

వాలంటీర్లు లేకపోతే పింఛన్ల పంపిణీ సాధ్యం కాదంటూ గత ప్రభుత్వం 36 మంది వృద్ధుల ప్రాణాలు తీస్తే, మా ప్రభుత్వం వారు లేకుండానే ఆగస్టు 1న తొలిరోజే 97 శాతం పింఛన్లు పంపిణీ చేసింది.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. నేను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేశాం. సుప్రీం కోర్టు తీర్పుతో వర్గీకరణకు అడ్డంకులు తొలగిపోయాయి.

# రైతన్నలకు రుణవిముక్తి

- మొదటి పేజి తరువాయి

ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తామని తెలిపారు. 32 టీఎంసీలతో మున్నేరు గ్రావిటీ, 15 టీఎంసీలతో డోర్నకల్ రిజర్వాయర్ నిర్మించి రైతులకు నీరిస్తామన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. "మాట తప్పని, మడమ తిప్పనిది కాంగ్రెస్ ప్రభుత్వం. సోనియా గాంధీ 2000లో కరీంనగర్ వేదికగా తెలంగాణ రాష్ట్రం ఇస్తామని మాట ఇచ్చారు. అది శిలాశాసనం. స్వర్ణాక్షరాలతో లిఖించదగింది. ఆ మేరకు ఆమె తెలంగాణ ఇచ్చారు. వరంగల్ వేదికగా తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. రుణమాఫీని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సవాల్‌గా తీసుకున్నారు. లెక్కలు వేసి.. అంకెలతో కుస్తీపట్టి.. ఖర్చుకు వెనకాడకుండా రుణమాఫీ చేశాం. దేశంలో మొదటిసారిగా కేవలం 27 రోజుల్లో దాదాపు రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. బ్యాంకు రుణాల నుంచి రైతులకు విముక్తి కలిగించాం. వారు స్వేచ్ఛావాయువులు పీల్చుకునేలా చేశాం.

**భారాసను బద్దలుకొడతాం.. భాజపాను బొందపెడతాం**

భారాస నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. బావాబామ్మర్దులు అబద్ధాలు చెబుతూ ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలే తప్పు చేశారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో 2023 శాసనసభ ఎన్నికల్లో భారాసకు 39 సీట్లు ఇచ్చిన ప్రజలు.. లోక్‌సభలో గుండు సున్నా ఇచ్చారు. 17 ఎంపీ సీట్లలోనూ ఓడించారు. 7 చోట్ల డిపాజిట్లు పోయినా ఇంకా వారి బుద్ధి మారలేదు. పార్టీ పుట్టినప్పటి నుంచి ఎప్పుడూ లేనివిధంగా దివాలా తీసిన భారాస బతుకు బస్టాండ్ అయింది. ఓడిపోయాక కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటికి రావడం లేదు. ఆ పార్టీని ఉపేక్షించవద్దు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా కాలనాగులా కాటేస్తుంది. మీరు అండగా నిలిస్తే తెలంగాణలో భారాసను బద్దలుకొడతాం. ఆ పార్టీని సమూలంగా పెకిలించి బంగాళాఖాతంలో విసిరేసే బాధ్యత నేను తీసుకుంటా. ఖమ్మం జిల్లాలో భారాసకు మిగిలింది గాడిదగుడ్డు. శాసనసభ ఎన్నికల్లో ఎప్పుడూ భారాసకు ఒక్క సీటు కంటే ఎక్కువ రాలేదు. 2023 ఎన్నికల్లో ఒక ఎమ్మెల్యే గెలిచారు. ఆయన కూడా ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు మాకు మద్దతు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను 8 సీట్లలో గెలిపిస్తే.. దేశ్‌కి నేత అని అబద్ధాలు చెప్పుకొనే నరేంద్ర మోదీ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారు. ప్రజల కోసం ఏదైనా చేస్తారని నమ్మి అంతమందిని ఎంపీలుగా ఎన్నుకుంటే ప్రజల నమ్మకాన్ని గోదాట్లో కలిపారు. భాజపాను బొందపెడతాం. ప్రజలకు ఎవరు కావాలో తెలుసు. అందుకే తెలంగాణలో ఇందిరమ్మ పాలన కావాలని కోరుకున్నారు. మాకు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించారు.

**ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం**

రబీ సమయంలో నీటి కొరత వల్ల కృష్ణా నీటి విడుదలపై ఖమ్మం, నల్గొండ జిల్లాల మధ్య పోటీ ఏర్పడింది. కృష్ణా నీటిని పొంగులేటి ఖమ్మం తీసుకెళ్తే.. నల్గొండ మంత్రులు నాతో పంచాయితీకి వచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేలా కృష్ణా, గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తేవాలనేది మా ఆలోచన. ఇందులో భాగంగా గోదావరి జలాలను ఖమ్మం రైతాంగానికి సీతారామ ద్వారా అందిస్తున్నాం. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.18 వేల కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.8 వేల కోట్లు వెచ్చించారు. మరో రూ.10 వేల కోట్లు వెచ్చించి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. మున్నేరు నది మీద గ్రావిటీ ద్వారా 32 టీఎంసీల నీరందిస్తాం. 2026 పంద్రాగస్టులోగా సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని వైరా గడ్డ నుంచి మాట ఇస్తున్నా. మున్నేరు నది నుంచి గ్రావిటీ ద్వారా నీళ్లు తెచ్చే బాధ్యత మాది. సాధ్యాసాధ్యాలను పరిశీలించి డోర్నకల్ నియోజకవర్గానికి వీరభద్రుడి పేరుతో 15 టీఎంసీల రిజర్వాయర్ నిర్మించేందుకు ప్రణాళికలు తయారు చేస్తాం. ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వెళుతున్నాం. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చాం. డీఎస్సీ, గ్రూప్-1, 2, 3ల ద్వారా ఏడాదిలోగా 65 వేల ఉద్యోగాలిచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. పంటల బీమా, రైతుబీమా, రైతు భరోసాను అమలు చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**వైరా బహిరంగ సభకు హాజరైన జనం**

ప్రాజెక్టులపై చర్చకు రావాలంటూ భారాసకు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క విసిరిన సవాల్‌తో నేను ఏకీభవిస్తున్నా. వ్యవసాయ రంగం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలపై ఎక్కడైనా చర్చకు భట్టివిక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి సిద్ధంగా ఉన్నారు. హరీశ్‌రావు, కేటీఆర్.. ఎవరు వస్తారో రండి. అమరవీరుల స్తూపం వద్దనైనా చర్చకు సిద్ధం. పదేళ్ల భారాస పాలన, ఎనిమిది నెలల ఇందిరమ్మ రాజ్యంలో ఏది గొప్పదో ప్రజలే తేలుస్తారు.

**పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు ఆనాడు సవాల్ చేశారు. ఇప్పుడు రుణమాఫీ పూర్తయింది. ఆయన వెంటనే రాజీనామా చేయాలి. సిద్దిపేటలో హరీశ్‌రావును ఓడించే బాధ్యత నాది. ఒకవేళ రాజీనామా చేయకపోతే అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాసి తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలి. ఆయన విసిరిన సవాల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించాలి. ముఖ్యమంత్రి రేవంత్**

# బాధ్యతను గుర్తు చేసుకునే రోజు ఇది

- మొదటి పేజి తరువాయి

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మొట్టమొదటిసారిగా డిప్యూటీ సీఎం హోదాలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఈ రోజున అమరుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని అన్నారు. దేశం పట్ల బాధ్యతను గుర్తెరగాలని, ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించాలని చెప్పారు. అలాంటి బాధ్యతే తనను ఈ రోజు ఇక్కడ ఈ స్థాయిలో నిలబెట్టిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లాకు చెందిన పలువురు స్వాతంత్ర్య యోదులను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి తీసుకొచ్చిన పథకాలను తన ప్రసంగంలో ప్రస్తావించారు.

# వీపు చింతపండు చేస్తాం

రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇచ్చారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఆగస్ట్ 15వ తేదీ వచ్చినా రూ. 2 లక్షల రుణమాఫీ కాలేదని... అందుకే తెలంగాణకు రావాలని పిలుస్తున్నా రాహుల్ గాంధీ రావడం లేదని ఎద్దేవా చేశారు. తమది కుటుంబ పాలన అని విమర్శించారని... ఇప్పుడు ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డి సోదరులే కనిపిస్తున్నారని దుయ్యబట్టారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండానే 30 వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకపోతే ప్రభుత్వాన్ని ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్ బావమరిది కంపెనీకి రూ. 1,000 కోట్ల టెండర్ ఇచ్చారని ఆరోపించారు. మాయ మాటలతో ప్రభుత్వాన్ని ఎక్కువ రోజులు నడపలేరని చెప్పారు. కడియం కావ్యను, కడియం శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని అన్నారు. బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవాల్సిన ఖర్మ తమకు లేదని కేటీఆర్ చెప్పారు. బీజేపీతో తమకు ఒప్పందాలు ఉంటే కవిత ఇన్ని రోజులు జైల్లో ఉంటుందా? అని ప్రశ్నించారు. హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు చేస్తామని అన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ నైజమని... బీసీ రిజర్వేషన్లను పెంచకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తారని విమర్శించారు.

## ప్రతి ఒక్కరం బతికేది జానెడు పొట్టకోసమే

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... అన్న క్యాంటీన్లలో రూ.5కే అల్పాహారం, రూ.5కే భోజనం అందిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరం బతికేది జానెడు పొట్టకోసమేనని వ్యాఖ్యానించారు. కడుపు నిండా తిండి తినాలని కోరుకుంటామని తెలిపారు. ఆయన డొక్కా సీతమ్మ గురించి కూడా ప్రస్తావించారు. నాడు గోదావరి దాటి వచ్చిన వాళ్లకు డొక్కా సీతమ్మ తిండి పెట్టేదని, ఇప్పటికీ డొక్కా సీతమ్మను అన్నదానంలో మేటి మహిళగా గుర్తుపెట్టుకున్నామని చంద్రబాబు వివరించారు. ఎన్టీ రామారావు తొలిసారిగా ముఖ్యమంత్రి అయినప్పుడు తిరుపతిలో అన్నదానానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తాము అన్న క్యాంటీన్లను తీసుకువస్తే, గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని అన్నారు. "రద్దు చేయవద్దు... క్యాంటీన్లకు మీ పేరే పెట్టుకుని వాటిని కొనసాగించండి... పేదలకు పట్టెడన్నం పెట్టండి అని ఆనాడు కోరాం. ఒకవేళ మీరు అన్నం పెట్టలేకపోయినా దాతలు వస్తారని చెప్పాం. కానీ గత ప్రభుత్వం అవేవీ పట్టించుకోలేదు. అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతుంటే అడ్డుకున్నారు. ఇక అలాంటి పరిస్థితి రాదు. సెప్టెంబరు నెలాఖరు నాటికి రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాం. గిరిజన ప్రాంతాల్లోని అన్ని మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్లు తీసుకువస్తాం. పేదవాళ్లకు తిండిపెట్టడం మనందరి కనీస బాధ్యత. ఓ మంచి ఉద్దేశంతో తీసుకువచ్చిన ఈ కార్యక్రమం కోసం హరేకృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషదాయకం. స్వచ్ఛందంగా ముందుకొచ్చి అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇవ్వాలని పిలుపునిస్తున్నా. ఇది శాశ్వతంగా కొనసాగించే కార్యక్రమం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ఇటువంటి మంచి కార్యక్రమానికి ఖర్చుపెడితే భగవంతుడి ఆశీస్సులు లభిస్తాయి" అని చంద్రబాబు వివరించారు.

## ప్రపంచ ముఖద్వారంగా తెలంగాణ

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గోల్కొండ కోటపై తివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. 2023 డిసెంబర్ 3న తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లల్లో రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ హరించివేశారని ఆయన అన్నారు. కరీంనగర్ సభలో ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. నాటి బ్రిటీషు దాస్య శృంఖలాల నుండి దేశం ఏ విధంగా విముక్తి చెందిందో.. అదే స్ఫూర్తితో, పోరాట పటిమతో అంతిమ పోరాటం చేసి డిసెంబర్ 3, 2023న స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని పొందాం. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం కొలువై ఉంది. తొలి సారి రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధ పాలన జరుగుతోంది. గడచిన పదేళ్లుగా తెలంగాణ కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే మా ప్రభుత్వ తొలి ప్రాధాన్యతగా భావించామని రేవంత్ రెడ్డి అన్నారు. దేశ ప్రజలకు పంద్రాగస్ట్ శుభాకాంక్షలు తెలిపారాయన.

కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్ని సంస్కరణలు తీసుకొచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. నెహ్రూ హయాం నుంచే దేశ విజయ ప్రస్థానం మొదలైంది. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో నెహ్రూ కీలక పాత్ర పోషించారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహ రావు ల హయంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని రేవంత్ అన్నారు. పీవీ నరసింహరావు గారి ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశాన్ని గట్టెక్కించాయని చెప్పారు. మహానుభావుల త్యాగాలతో సాతంత్ర్యం సాధించాం..

మహాత్ముడి స్ఫూర్తితో ప్రజా పాలన అందిస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక పథకాలు తీసుకువచ్చామని ముఖ్యమంత్రి విరించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై శ్వేత పత్రం విడుదల చేశాము. తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వాలని వరల్డ్ బ్యాంక్ కు కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని అన్నారు రేవంత్ రెడ్డి.

## 40 కోట్లమంది పోరాడి సాధించారు.. ఇప్పుడు 140 కోట్లమంది ఏదైనా సాధించొచ్చు : ప్రధాని మోదీ

%దేశ రాజధాని ఢిల్లీలో వికసిత్ భారత్ థీమ్ తో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎర్రకోటపై జెండా ఎగురవేసిన ప్రధాని జాతినుద్దేశించి ప్రసగించారు. 40 కోట్ల మంది పోరాడి సాధించిన సేచ్ఛా, సాతంత్ర్యాన్ని.. ఇప్పుడు 140 కోట్ల మంది సాకారం చేయాలని అన్నారు. దేశం కోసం, స్వాత్రంత్ర్యం, స్వేచ్ఛ కోసం పోరాడి ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. స్వతంత్ర సమరయోధులకు దేశం రుణపడి ఉందన్నారు. భారత్ ప్రస్థానం స్ఫూర్తిదాయకమని.. ప్రపంచంలో భారత్ ఇప్పుడు శక్తివంతంగా మారిందని ప్రధాని అన్నారు. %+% 20 సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. దేశ ప్రజలకు స్వతంత్ర్య దినోత్సవ శుభాకాంశులు చెప్పారు ప్రధాని.లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ముందుకు సాగాలని దేశ ప్రజలకు మోదీ సూచించారు. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్య మన్నారు. ఇటీవల ప్రకృతి విపత్తులతో దేశం చాలా నష్టపోతుందని.. విపత్తులో నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటామని మోదీ హామీ ఇచ్చారు. సంస్కరణలతో ప్రజల జీవితాలు మారతాయని.. న్యావ వ్యవస్థలో సంస్కరణలు అవసరమన్నారు ప్రధాని. బ్యాకింగ్ రంగాన్ని పటిష్టం చేశామన్నారు. ఆర్థిక వ్యవస్థకు మంత్రంగా ఒకల్ ఫర్ లోకల్ నినాదం పని చేస్తుందని ఆయన తెలిపారు. తయారీ రంగంలో భారత్ గ్లోబల్ హబ్ గా మారాలని అన్నారు మోదీ.

వరుసగా ఏడో సారి పంద్రాగస్టు వేడుకల్లో ఎర్రకోటపై నరేంద్ర మోదీ జెండా ఎగురవేశారు. భారీగా పోలీసులు, బద్రతా బలగాలు మోహరించారు. రాజ్ ఘాట్ లోని మహాత్మ గాంధీకి నివాళులు అర్పించారు. ప్రధాని మోదీ ముందుగా త్రివిధ దళాల వందనం స్వీకరించారు. తర్వాత ప్రధాన మంత్రి మోదీ త్రివర్ణ పతాకాన్ని ఎరగవేశారు. అనంతరం జాతినుద్దేశించి ప్రసంగించారు.

## 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాపకొల్లు ఆటో అడ్డ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జాతీయ జెండా ను ఎగరవేసిన


- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు అడ్డ ఆటో వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు డి ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి శివ కృష్ణ పాపుకొల్లు అడ్డా ప్రెసిడెంట్ పత్తిపాటి మహేష్ అడ్డ కార్యదర్శి గార్లపాటి వీరభద్రం సహకార దర్శి నిమ్మటూరి లచ్చయ్య ఎస్కే బుడెన్ పాషా బానోత్ సీతారాం బానోతునాగేశ్వరరావ బాదావత్తు లక్ష్మణ్ డాక్టర్ ఉప్కల నరసింహారావు పాత్రికేయులు బండ్ల వెంకటేశ్వర్లు ఎస్కే జానీ ఆటో డ్రైవర్లు మరియు మెకానిక్ పాల్గొని జండా వందన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని బ్రిటిష్ పాలనలో మన భారతీయులను హింసించి మన వనరులు వారి దేశానికి తరలించే వారని తెల్ల దొరల హింసలను అరికట్టేందుకు ఆనాడు దేశం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులు తెల్లవారితో పోరాడి వారిని తరిమి కొట్టారని వారి పోరాటాల స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అమర్

- ఎంతో మంది త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య ఫలాలు
- ప్రజా స్వామ్యాన్ని కాపాడుకుంటూ...మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దాం
- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అమర్



**పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు15, సీకే న్యూస్.** ఎంతో మంది త్యాగమూర్తుల త్యాగ ఫలితమే, నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలని, పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూజలు చేసిన అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో యావత్తు పండుగ వాతావరణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. మన అనుభవిస్తున్న స్వేచ్ఛకు, ఆనాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే కారణమని, వారిని స్మరించుకొని, వారి ఆశయ సాధనకు మనం కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ.... దేశానికి మన వంతు సహాయం సహకారం అందించాలని, ఆలోచనతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం, స్థానిక బాపూజీ ఉద్యానవనంలో బాపూజీ విగ్రహానికి, పూలమాలలు వేసి, పూజలు నిర్వహించి, మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 78వ గణతత్వ దినోత్సవాన్ని జరుపుకున్న మరియు అంగన్వాడి స్కూల్



**సికే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గంబాదావత్ హాథిరాం నాయక్ :**భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లోని జూలూరుపాడు హెడ్ క్వార్టర్ నందు అంగనవాడి త్రీ సెంటర్ మరియు కోయ కాలనీ ప్రైమరీ స్కూల్ నందు 78వ గణతంత్ర దినోత్సవం గ్రాండ్ గా జరుపుకున్నారు ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ హెచ్ఎం జరపలా కృష్ణ నాయక్ తోటి ఉపాధ్యాయురాలు సుభాషిని మేడం అంగనవాడి జూలూరుపాడుత్రీసెంటర్ టీచర్ బాదావత్ సుభద్ర మేడం త్రీ సెంటర్ సహాయకురాలు పాయంషిత మరియు రెండు స్కూళ్ల పిల్లలు కుబిస్కెట్లు మిఠాయిలు పంచుతూ 78వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు

# సౌభాగ్యంతో పాటు అష్టైశ్వర్యాలను ప్రసాదించే వరలక్ష్మి వ్రతం



హిందూ మతంలో వరలక్ష్మీ వ్రతానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు.శ్రావణ మాసంలో పౌర్ణమికి మందు వచ్చే శుక్రవారం రోజున ఆచరించే వరలక్ష్మీ వ్రతం రోజున లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు ఉపవాసం పాటిస్తారు.దక్షిణ భారతదేశంలో ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా శ్రద్ధాభక్తులతో జరుపుకుంటారు.మహిళలు తమ కుటుంబ జీవితం సంతోషంగా ఉండాలంటూ చేసే ఈ వరలక్ష్మి వ్రతం ఆచరించడం వలన ఇంట్లో ఎప్పుడూ ధనానికి లోటుండదని ప్రజలు విశ్వసిస్తారు.ఎంతో నిష్టతో అమ్మవారికి చేసే ఈ పూజ సరైన సమయంలో చేయటం వల్ల అమ్మ వారి ఆశీస్సులు మనపై ఉండి సర్వ సంపదలు కలుగుతాయి.

**వరలక్ష్మీ వ్రత విధానం:**

వరలక్ష్మీ వ్రతం రోజున తెల్లవారుజామునే అంటే సూర్యోదయానికి ముందు నిద్ర లేచి తలస్నానం చేయాలి.ఈ పవిత్రమైన రోజున కొత్త బట్టలు లేదా ఉతికిన బట్టలనే ధరించి ఉపవాస దీక్షను ప్రారంభించాలి.తర్వాత ఇంటిని శుభ్రం చేసుకుని పూజా గదిలో కలశాన్ని సిద్ధం చేసుకోవాలి.పూజకు వాడే వస్త్రం కాటన్‌దే అయ్యుండాలి.పాలిస్టర్ లేదా సింథటిక్ దుస్తులను ధరించి పూజించొద్దు. అమ్మవారిని స్మరించుకుంటూ ఉపవాస దీక్షను ప్రారంభించాలి.ముందుగా ఒక చెక్క స్తంభాన్ని తీసుకుని దాన్ని శుభ్రం చేసి ఎరుపు రంగు వస్త్రాన్ని పరచి లక్ష్మీదేవి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలి.అనంతరం లక్ష్మీదేవి విగ్రహం దగ్గర కొన్ని అక్షింతలు ఉంచి దానిపై నీటితో నింపిన కుండను అమర్చాలి.అనంతరం వినాయకుడు లక్ష్మీదేవికి నెయ్యితో దీపారాధన చేయాలి.పూజ చేసేందుకు కలశాన్ని జాకెట్ పీస్‌తో అలంకరించాలి.అనంతరం పసుపు కుంకుమ గంధం కలిపిన మిశ్రమంతో స్వస్తిక్ చిహ్నం వేయాలి.కలశంలో బియ్యం లేదా నీరు నాణేలు ఐదు రకాల ఆకులతో పాటు తమలపాకులతో నింపి చివరగా మామిడాకులను కలశంపై ఉంచాలి.ఆ తర్వాత కొబ్బరికాయకు పసుపు రాసి దానిపై ఉంచాలి.అనంతరం అమ్మవారిని అలంకరించాలి.పూజలో భాగంగా ఐదు రకాల పండ్లు నైవేద్యాన్ని సమర్పించాలి. వ్రతం నిర్వహించిన రోజున సాయంత్రం హారతి కూడా ఇవ్వాలి.పూజా సమయంలో తప్పకుండా వరలక్ష్మీ వ్రత కథను పఠించాలి.పూజ చేసేందుకు కలశాన్ని జాకెట్ పీస్‌తో అలంకరించాలి.అనంతరం పసుపు, కుంకుమ గంధం కలిపిన మిశ్రమంతో స్వస్తిక్ చిహ్నం వేయాలి.

**పరమ శివుని ప్రబోధం వరలక్ష్మి వ్రతం:**

స్కంద పురాణంలో ఈశ్వరుడు వరలక్ష్మీ వ్రతం ప్రాముఖ్యత గురించి పార్వతీదేవికి వివరించారు.ప్రతి ఒక్క మహిళ సకల ఐశ్వర్యాలను పుత్రపౌత్రాదులనూ పొందేందుకు వీలుగా ఏదైనా వ్రతాన్ని సూచించాలని పార్వతీ దేవి కోరినప్పుడు ఆ పరమేశ్వరుడే స్వయంగా వరలక్ష్మీ వ్రత మహత్యం గురించి చెప్పాడు.శ్రావణ మాసంలో రెండో శుక్రవారం లేదా పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు ఈ వ్రతాన్ని ఆచరించాలని ఇలా చేయడం వల్ల సుమంగళ యోగం కోరుకునే స్త్రీలకు శుభ ఫలితాలొస్తాయని వివరించాడు.ఈ వ్రతాన్ని ఆచరించిన వారు ఎవరైనా ఉన్నారా అని అడిగినప్పుడు సద్గుణాలు కలిగిన చారుమతి గురించి చెబుతాడు.తన భర్త పట్ల ఎంతో ప్రేమ అత్తమామల పట్ల గౌరవం ప్రకటిస్తూ చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతల్ని నిర్వహిస్తూ ఉండేది. మహాలక్ష్మీ దేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలతో ఉన్న చారుమతి అమ్మవారిని త్రికరణ శుద్ధితో పూజిస్తుండేది. ఆ మహా పతివ్రత పట్ల వరమహాలక్ష్మీ కలలో కనిపించి శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం తనను కొలిచిన వారికి కోరిన కోరికలన్నీ తీరుస్తానని అభయమిస్తుంది.అప్పటినుంచి అమ్మవారి ఆదేశాల మేరకు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సకల సిరి సంపదల్ని అందుకుందని ఈశ్వరుడు గౌరీదేవికి వివరించారు. అప్పటినుంచి మహిళలు ఈ వ్రతాన్ని ఆచరించి వరమహాలక్ష్మీ అనుగ్రహం పొందాలని పెద్దలు చెబుతారు.

**ఉపవాసాలు - పరిహారాలు:**

పంచాంగం ప్రకారం శ్రావణ శుక్రవారం ఆగస్టు 16న వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున సింహ రాశిలో పూజ సమయం ఉదయం 05:57 నుండి 08:14 వరకు ఉంటుంది.వృశ్చిక రాశిలో పూజ సమయం మధ్యాహ్నం 12:50 నుంచి 03:08 వరకు ఉంటుంది.కుంభ రాశిలో పూజ సమయం సాయంత్రం 06:55 నుంచి రాత్రి 08:22 వరకు..వృషభ రాశిలో రాత్రి 11:22 నుంచి ఉదయం 01:18 వరకు పూజ సమయం ఉంటుంది.ఐశ్వర్యానికి దేవత అయిన లక్ష్మీ దేవి పసుపు కొమ్ములను ఇష్టపడుతుందని నమ్ముతారు.అటువంటి పరిస్థితిలో వరలక్ష్మీ వ్రతం రోజున ఉదయం స్నానం చేసి లక్ష్మీ దేవిని పూజించి లక్ష్మీ దేవి పాదాల వద్ద 11 పసుపు కొమ్ములను సమర్పించి కొంత సమయం తరువాత గవ్వలను ఎర్రటి గుడ్డలో కట్టి వాటిని అల్మారాలో లేదా భద్రంగా ఉంచితే సంతోషం ఐశ్వర్యం సంపదలు పెరుగుతాయని నమ్ముతారు. అంతే కాకుండా ఎవరైనా జీవితంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లయితే వరలక్ష్మీ వ్రతం రోజున లక్ష్మీదేవిని పూజించి కొబ్బరికాయను సమర్పిస్తూ జీవితంలో ఆనందం శాంతి కోసం ప్రార్థించడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమై ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని హిందువుల విశ్వాసం అప్పుల బాధ నుంచి బయటపడేందుకు వరలక్ష్మీ వ్రతం రోజున లక్ష్మీదేవిని విష్ణుమూర్తిని నియమ నిష్టలతో పూజించి ఈ సమయంలో లక్ష్మీ దేవికి బియ్యం బెల్లంతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెట్టడం ద్వారా భక్తులు రుణ విముక్తులవుతారని నమ్ముతారు.పూజ రోజు భర్త కొని తెచ్చిన కొత్త చీరను మాత్రమే కట్టుకోవాలట.పట్టుచీర ఉండాలనే నియమయం లేదు.పాత పట్టుచీర అయినా పెళ్లి పట్టు చీరతో అయినా పూజ చేసుకోవచ్చునట.పూజానంతరం 8 సంఖ్యకు తగ్గకుండా వాయినం ఇవ్వాలి.అష్ట లక్ష్ములు 8 మంది కాబట్టి 8 మంది స్త్రీలను అష్టలక్ష్ములుగా భావిస్తూ వాయినం ఇవ్వాలి. అయితే వరలక్ష్మీ వ్రతం అప్పు చేసి చేయకూడదట.ఉన్నంతలో మాత్రం పూజ ఖచ్చితంగా చేసుకోవాలని శాస్త్రం సూచిస్తోంది.




**సీకే న్యూస్**
**ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా కలెక్టర్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా ఉత్తమ కార్మికుల అవార్డు తీసుకున్న యాదయ్య**



## 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాపకొల్లు ఆటో అడ్డ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జాతీయ జెండా ను ఎగరవేసిన

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్

**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు అడ్డ ఆటో వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు డి ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి శివ కృష్ణ పాపుకొల్లు అడ్డా ప్రెసిడెంట్ పత్తిపాటి మహేష్ అడ్డ కార్యదర్శి గార్లపాటి వీరభద్రం సహకార దర్శి నిమ్మటూరి లచ్చయ్య ఎస్కే బుడెన్ పాషా బానోత్ సీతారాం బానోతునాగేశ్వరరావ బాదావత్తు లక్ష్మణ్ డాక్టర్ ఉప్కల నరసింహారావు పాత్రికేయులు బండ్ల వెంకటేశ్వర్లు ఎస్కే జానీ ఆటో డ్రైవర్లు మరియు



మెకానిక్ పాల్గొని జండా వందన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని బ్రిటిష్ పాలనలో మన భారతీయులను హింసించి మన వనరులు వారి దేశానికి తరలించే వారని తెల్ల దొరల హింసలను అరికట్టేందుకు ఆనాడు దేశం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులు తెల్లవారితో పోరాడి వారిని తరిమి కొట్టారని వారి పోరాటాల స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు

## ఆగస్టు 15 .గణతంత్ర దినోత్సవం ఘనంగా పొలంపల్లి లో అంగన్ వాడీ కేంద్రంలో



**సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 16 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్)** మెదక్ జిల్లా చేగుంట మండల్ పోలంపల్లి అంగన్వాడి కేంద్రం లో అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో 78 వ .గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంగన్ వాడి టీచర్ మమత మాట్లాడుతూ. మనం ఇప్పుడు ఇలా స్వతంత్రంగా ఉన్నామంటే అది ఆనాటి గొప్ప మహనీయులు. పెట్టిన బిక్ష. హ ఎందరో మహానుభావులు మహానేతలు మహాత్మా గాంధీ .ఆర్ డాక్టర్ అంబేద్కర్ .వల్లభాయ్ పటేల్. అల్లూరి సీతారామరాజు. సుభాష్ చంద్రబోస్. ఇలా ఎంతో మంది. మహనీయులు వారి ప్రాణాలకు తెగించి మనకు స్వతంత్రం తెచ్చిపెట్టారు. కావున ప్రతి ఒక్కరూ మన దేశం కోసం రక్షణ కవచంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పొలంపల్లి అంగన్వాడి టీచర్ కొండి .మమత. ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు సంతోష రాణి .గ్రామ సెక్రెటరీ వెంకటేశం. ఆశ వర్కర్ లక్ష్మి సీఏ రాజేశ్వరి. వివిధ ప్రైవేట్ కంపెనీల ఆర్గనైజర్స్. గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు

# 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేసిన రావులపల్లి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు రేపాక పూర్ణ చంద్రరావు కాపుల సూరిబాబు .అయినాల రామకృష్ణ. లంకపల్లి విశ్వనాథ్. చిట్టిమల్ల అనిల్. అంబటి కర్ర కృష్ణ. రబ్బాని .రామకృష్ణ. ప్రభు కుమార్ .గఫూర్. మహిళా నాయకురాలు కావూరి సీతామహాలక్ష్మి. సలోమి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు



## ప్రేమ సేవా సదనం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 15:దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన,త్యాగ వీరులను ,నేతలను ఆదర్శంగా తీసుకుని,విద్యార్థులు,యువత దేశ సమైక్యత,సమగ్రతల కోసం కృషి చేయాలని ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు.గురువారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ,ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసీ,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి పెంపొందించుకోవాల్సిన విద్యార్థులు, యువత చెడు మార్గంలో పయనిస్తుండడం,సమాజానికి ,దేశానికి మంచిది కాదన్నారు. ఒకరిని మరొకరు గౌరవించుకునే మానవీయ సమాజం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి,చింతకింది వెంకటేష్,మొహమ్మద్ బాబు, కూరాకుల రాములు,చిలుకు కిష్టయ్య,భిక్షపతి,రాం నర్సయ్య,ప్రహ్లాద్,వరుణ్ తదితరులున్నారు.

## బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్ర సంబరాలు



పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు15, సీకే న్యూస్.
బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంనందు, వైద్యాధికారివిజయ చందర్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
వైద్యాధికారి మాట్లాడుతూ.... ఎందరో మహానుభావుల త్యాగఫలం ఈ స్వాతంత్రమని,
భారతదేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కలిగి ఉన్నామని, పవిత్రమైన భారతదేశ అభివృద్ధికోసం, ప్రతి ఒక్క పౌరుడు ముందడుగేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ చందర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రికి వినతి పత్రం

పలమనేరు, ఆగస్టు15, సి కె న్యూస్. పెద్దపంజాణి మండలం, శంకరాయలపేటకు, ముప్పై పడకల ఆసుపత్రికై వినతి పత్రం అందజేసిన పలమనేర్ అసెంబ్లీ నియోజకవర్గం కోకన్వీనర్ కే. ఉమాపతి.
వివరాలు ఇలా ఉన్నాయి.
పలమనేర్ అసెంబ్లీ నియోజకవర్గంలో, బిజెపి పార్టీలో, క్రియాశీలకంగా ఉన్న, కే. ఉమాపతి ఈరోజు, శంకర్ రాయల్ పేట గ్రామానికి, 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అనగాని సత్య కుమార్ యాదవ్ ను, చిత్తూరులో, నాయుడు బిల్డింగ్స్ లో కలిసి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
వినతిపత్ర వివరాలు...
శంకర్ రాయలపేట గ్రామం సుమారు రెండు వేల మంది జనాభాతో పంచాయతీగా ఉందని, మా గ్రామానికి, ప్రభుత్వ ఆసుపత్రి సదుపాయం లేదని, చిన్నఆసుపత్రి అయిన, ఆయుష్మాన్ భారత్ మాత్రమే ఉందని, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే, అటు పలమనేరుకు గాని, లేదా పుంగనూరుకు వెళ్లాల్సి వస్తోందని, ఎటువైపు చూసినా 20 కిలోమీటర్ల దూరం ఉందని, ఎమర్జెన్సీ కేసులు, డెలివరీ కేసులు వెళ్లాలంటే చాలాకష్టంగా ఉందని, దయచేసి మీరు మా గ్రామానికి 30



పడకల ఆసుపత్రిని మంజూరు చేయాల్సిందిగా ప్రార్థిస్తున్నామని, ఈ వినతి పత్ర సారాంశం.
మంత్రికి వినతి పత్రం అందించిన వారిలో, పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కో కన్వీనర్ కే. ఉమాపతి, కన్వీనర్ విజయ్, ప్రభాకర్, శ్రీనివాసులు ఉన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్

సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధిబాదావత్ హాథిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో జాతీయ పతాకాన్ని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ఎగరవేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయ క్షేత్రాల్లో జాతీయ జెండాలు ఈరోజు ఆవిష్కరించడం జరిగినది. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైతులందరూ కూడా రాబోయే కాలంలో పాడి, పంటలు తో సమృద్ధిగా, ఆరోగ్యంగా ఉండాలని దేశభక్తిని చాటుతూ వ్యవసాయ క్షేత్రంలో రైతులందరూ కలిసి స్వాతంత్ర వేడుకలు జరుపుకోవటం సంతోషంగా ఉందని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు.



ఈ కార్యక్రమంలో రైతులు మరియు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీషు ,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు పుల్లారావు, గోపాలరావు ,వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు

## పలమనేరు పరిరక్షణా సమితి ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ర్యాలీ



పలమనేరు,ఆగస్టు15, సి కె న్యూస్.. పలమనేరు పట్టణంలో, 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, పలమనేరు పరిరక్షణ సమితి మరియు ఏపీఎన్జీజీవో సంఘం ఆధ్వర్యంలో, జాతీయ సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. జవిళి వీధి, బజారు వీధి, ఎద్దుల సంత వీధి, రంగబాబు సర్కిల్, నెహ్రూ విగ్రహం వరకు జరిగిన ఈ ర్యాలీకి, స్థానికంగా ప్రధాన కూడళ్లలో ప్రజలు,, వ్యాపారులు పెద్ద ఎత్తున తమ మద్దతు ఎక్కడికక్కడ తెలిపారు. పాల్గొన్న వారికి మిఠాయిలు, బిస్కట్లు, తేనీరు అందిస్తూ.... తమ అభిమానాన్ని, దేశ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పీపీఎస్ అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్ళై, కార్యదర్శి నరసింహులు, ఏపీ ఎన్జీజీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఉద్యోగ సంఘాల నాయకులు హరి, రమణ, వివేకానంద పాఠశాల విద్యార్థులు, యూ కెన్ డ్యాన్స్ అకాడమీ , జీలూ భాయ్, సత్య ప్రకాష్, సునంద, రాఘవేంద్ర, వివిధ మత కుల సంఘాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ వారి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,భద్రాచలం కాలేజీ గ్రౌండ్ ప్రక్కన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చుక్కా సుధాకర్

**భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.**

అధ్వర్యం లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు...
ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసారు. అనంతరం ఎలక్ట్రిషన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన కొప్పుల చంద్రశేఖర్



ములకలపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసగూడెంలోని సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన రేవంత్ రెడ్డికి హెలిపాడ్ వద్ద పుష్పగుచ్ఛమిచ్చి, శాలువా కప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి ప్రాజెక్టు వద్దకు తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్.. ఆనందం వ్యక్తం చేసి..కొప్పుల చంద్రశేఖర్ ను అభినందించారు.

## భారతదేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపే ప్రయత్నం

- ముగ్గురు మంత్రుల నేతృత్వంలో జిల్లాకు అభివృద్ధి ఫలాలు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బేబి స్వర్ణకుమారి, దయాకర్ రెడ్డి

ఖమ్మం : కాంగ్రెస్ హయంలో భారతదేశంలోని తెలంగాణను అగ్రామిగా నిలిపే ప్రయత్నం జరుగుతోందని, ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు అభివృద్ధి ఫలాలు దక్కుతున్నాయని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని స్వాతంత్ర్యం



అనంతరం మనదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధిని సాధించి అగ్రదేశాల స్థాయిన నిలిచిందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కుతోందని అన్నారు.

## ఉత్తమ ఏఓ గా ప్రశంసా పత్రం అందుకున్న సుదగాని శ్రీనివాస్ గౌడ్

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 15:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం లోని చందేపల్లి గ్రామానికి చెందిన సుదగాని శ్రీనివాస్ గౌడ్ మునుగోడు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ( ఏఓ ) గా విధులు నిర్వహిస్తున్నారు.స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లాలో సుదగాని శ్రీనివాస్ గౌడ్ ఉత్తమ అగ్రికల్చర్ ఆఫీసర్ అవార్డు అందుకున్నారు.పలువురు ప్రముఖులు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,ఎస్పీ శరత్ చంద్ర పవార్,డిఏఓ శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశాంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ ప్రశాంత పత్రం అవార్డు అందుకున్న శ్రీనివాస్ గౌడ్ ని చందేపల్లి గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,మునుగోడు మండల ప్రజలు,పలువురు అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సీకే న్యూస్ వేములపల్లి ఆగస్టు 15 : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వేములపల్లి మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్కూళ్లలో జెండా ఎగురవేసి జెండా వందన గీతా లాపన చేసి స్వీట్లు పంచుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి,స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ జడ రాములు యాదవ్, స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ అధికారి శ్రీనివాసరావు, ఎమ్మార్వో కార్యాలయంలో డిటి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి నితిన్ జెండా ఎగురవేయడం జరిగింది



## పలమనేరు పోలీస్ స్టేషన్లో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు





పలమనేరు, ఆగస్టు 15, సి కె న్యూస్. 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా, పలమనేరు పోలీస్ స్టేషన్లో సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, జాతీయ జెండానుఎగురవేసి, స్టేషన్ సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.... దేశం అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని, ముఖ్యంగా యువత ప్రధాన భూమిక పోషించాలని ఆకాంక్షించారు.
స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా, జిల్లా ఎస్పీ నుండి పలమనేర్ స్టేషన్ కానిస్టేబుల్స్ సుబ్రమణ్యం, రాజేష్ ఇద్దరికీ ప్రశంసా పత్రాలు రావడం జరిగింది అని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు
ఈ కార్యక్రమంలో పలమనేరు స్టేషన్ సిబ్బంది, సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

- అలరించిన చిన్నారుల కళారూప ప్రదర్శనలు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**

భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ముందుగా జాతీయ పతాకాన్ని లిటిల్ ఫ్లవర్స్ కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు ఆవిష్కరించి చిన్నారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించగా అనంతరం విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఎందరో మహనీయులు తమ ప్రాణాల ను త్యాగం చేసి స్వాతంత్ర్యాన్ని సాధించారని అన్నారు. మహనీయుల త్యాగ ఫలితంగానే నేడు భారత మాత స్వేచ్ఛ వాయువుని పిలుస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు చిన్ననాటి నుండి దేశం పై ప్రేమ గౌరవం పెంచుకోవాలని దేశభక్తిని పెంపొందించు కుంటూ దేశానికి సేవ చేసే ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. క్రమ శిక్షణతో విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అవరోధించిన నాడే నాటి మహనీయుల త్యాగం ఫలించినట్టు అవుతుందని ప్రసాద్ బాబు అభిప్రాయపడ్డారు. అనంతరం లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థల చిన్నారులు దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు వివిధ కళారూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వేడుకలకు వచ్చిన విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు మిఠాయిలు పంచి ఉత్సవాలను ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అమరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్రం.

- భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పురస్కరించు కొని భద్రాచలం బ్రిడ్జి సెంటర్లోని చెక్పోస్ట్ అడ్డ ఆటో రిక్షా కార్మిక సంఘం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డా.భూసిరెడ్డి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ, స్వతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల త్యాగఫలమే నేడు మనం పిలుస్తున్న స్వేఛ్ఛా వాయువులు అనుభవిస్తున్న స్వతంత్ర ఫలం అని భద్రాద్రిప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బుసిరెడ్డి శంకర్ రెడ్డి ఉద్ఘాటించారు.

నేటి యువతరం ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఆనాటి అమరవీరుల స్వతంత్ర సమరయోధుల ఆదర్శాలను పునికి పుచ్చుకొని వారి స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలని భారతదేశ ఔన్నత్యాన్ని సంస్కృతి సాంప్రదాయాలను నలదిశల చాటాలని డాక్టర్ భూశి రెడ్డి శంకర్ రెడ్డి పాల్గొన్న స్కూలు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి హితోపదేశం చేశారు

ఈ కార్యక్రమంలో చెక్పోస్ట్ అడ్డా ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులతో పాటుగా స్కూలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా కొల్లాపూర్ పీజీ సెంటర్ లో 78 వ' స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్
- జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు





**సీకే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ సెంటర్ కొల్లాపూర్ లో ఘనంగా 78 వ' స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతో మంది అమరులైన దేశ నాయకుల గురించి విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్ స్టాఫ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం ఐటిడిఎ లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,** భారత స్వాతంత్ర పోరాటంలో దేశ సమగ్రతకు సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి అసువులు బాసిన మన జాతిపిత మహాత్మా గాంధీ, పండిత్ జవహర్లాల్ నెహ్రూ లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.



గురువారం 78వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని ఆవరణలో యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులకు, విద్యార్థిని, విద్యార్థులకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలుపుతూ, ఆయన మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దేశ భక్తులందరికీ అలాగే స్వేచ్ఛకై తిరుగుబాటు చేసిన త్యాగధనులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి వారు మనకు ఆదర్శప్రాయంగా ఉండాలని, అలాగే మహనీయుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో ప్రపంచ దేశాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, వేల సంవత్సరాల చారిత్రిక సంస్కృతిక వైభవంతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రత్యేకంగా నిలిచి సామరస్య సమానమే మౌలిక లక్షణాలతో పయనిస్తున్న మన దేశ చరిత్రలో ఇది ఒక మైలు రాయిగా ఉంటుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాల తో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా ,వైద్యం, ఇంజనీరింగ్,వ్యవసాయం, మౌలిక వసతులు, సాగునీరు, త్రాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో గిరిజనుల సంక్షేమానికి మన మందరం తోడ్పాటు అందించి, ముఖ్యంగా గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి మరియు ఆదివాసి గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు మరియు అభివృద్ధికి అలాగే గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం తో పాటు గర్భిణీలకు బాలా మృతం, మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండ రెడ్ల కుటుంబాల అభివృద్ధి కోసం, నిరుద్యోగుల కు ఉపాధి కల్పించడం కోసం, మారుమూల అటవీ ప్రాంతాల నుంచి అటవీ ఫలాలు సేకరించే గిరిజనుల కోసం, గిరిజన రైతుల అభివృద్ధి కోసం, మనమందరం కలిసికట్టుగా ఉండి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరుకుంటూ మరి ఒకసారి 78వ భారత స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసు కుంటున్నానని ఆయన అన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు, తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ,డిఎంజిసిసి దావూద్ , ఎస్ ఓ /ఏడి అగ్రికల్చర్ భాస్కర్,హెచ్ ఎన్ టిసి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏపీ ఓ పవర్ మునీర్ పాష, ఏటీడీవో అశోక్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ మరియు వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల స్వేచ్ఛపై పంచాయతీ అధికారుల ఉక్కుపాదం....!





- స్వతంత్ర దినోత్సవ వేడుకలకు దూరంగా.... చెత్త కుప్పలకు దగ్గరగా.... పంచాయతీ కార్మికులు.
- పంద్రా ఆగస్టు నాడు కూడా కార్మికులతో చెత్త ఎత్తిచ్చిన అధికారులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**ఎండ వాన చలి అంటూ కాలంతో సంబంధం లేకుండా తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల కు స్వతంత్ర దినోత్సవ వేడుకలలో కూడా పాల్గొనే అదృష్టం లేకుండా భద్రాచలం పంచాయతీ అధికారులు చర్యలకు పాల్పడ్డారు. స్వతంత్ర ఫలాలు అందరికీ సమానంగా అందిన నాడే నిజమైన స్వాతంత్ర దినోత్సవం అని మహనీయులు చెప్పిన మాటలను ఉపన్యాసాలకే పరిమితం చేస్తూ పంద్రాగస్టు నాడు కూడా పంచాయతీ కార్మికులతో చెత్త ఎత్తి వారి నిరంకషత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పంద్రాగస్టు నాడు కూడా కార్మికులతో చాకిరీ చేయించిన భద్రాచలం గ్రామపంచాయతీ అధికారుల తీరు ఇప్పుడు వివాదంగా మారింది. గురువారం దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మిఠాయిలు పంచుకుంటూ మహనీయులు తీసుకొచ్చిన స్వతంత్రాన్ని సంబరం లాగా జరుపుకుంటుంటే భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు మాత్రం సెలవు ఇవ్వక పోగా కనీసం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కూడా ఆహ్వానించ కుండా విధులలో ఉండాలని ఆదేశించారు. అధికారుల ఆదేశాలతో నిత్యాయ స్థితిలో ఉన్న పంచాయతీ కార్మికులు జెండా పండుగకు దూరంగా మురికి చెత్త కుప్పలకు దగ్గరగా విధులు నిర్వహించారు. అధికారులు మాత్రం తెల్ల చొక్కాలు ధరించి జేబులకు జాతీయ జెండాలను ఉంచుకొని ఉత్సవాలలో పాల్గొని మిఠాయిలు పంచుకొని జండా ఆవిష్కరణ అనంతరం కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతూ పంచాయతీ కార్మికుల మాత్రం పంద్రా ఆగస్టు నాడు కూడా చాకిరి చేయించడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.

స్వతంత్ర దినోత్సవం నాడు కూడా పనిచేయడం దుర్మార్గం
గడ్డం స్వామి సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి

కార్మికుల హక్కులు చట్టాలను కాలరాటమే కాకుండా భారతదేశ పౌరులకు అందుతున్న కనీస స్వేచ్ఛను కూడా భద్రాచలం పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వకపోవడం దారుణం. స్వాతంత్ర దినోత్సవ నాడు పంచాయతీ కార్మికులతో పనిచేయిస్తున్నారంటే కార్మికుల పట్ల అధికారుల వైఖరి స్పష్టమవుతుంది. దేశ మొత్తం స్వతంత్ర దినోత్సవ వేడుకలను పండగ వాతావరణం జరుపుకుంటుంటే భద్రాచలం కార్మికులు మాత్రం పారిశుద్ధ్య పనులకే పరిమితం అవటం అంటే వారికి ఇంకా స్వతంత్ర ఫలాలు అందడం లేదని స్పష్టమవుతుంది. స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ఇటువంటి దుశ్చర్యలకు పాలుపడ్డ అధికారులపై జిల్లా కలెక్టర్ ఐటిడిఎపిఓ వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో భద్రాచలం పంచాయతీ అధికారులపై కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నాం.

# పత్రికా రంగంలో ప్రత్యేక శైలిని చాటిన రాళ్ల బండి శ్రీనివాస్.

- సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు
- ఘనంగా రాళ్ల బండి శ్రీనివాస్ ఐదో వర్ధంతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**పత్రికా రంగంలో విశ్లేషణాత్మక కథనాలు రాసి ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తూ పత్రికా రంగంలో ఒక ప్రత్యేక శైలిని రాళ్ల బండి శ్రీనివాస్ తన సొంతం చేసుకున్నారని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సీనియర్ పాత్రికేయులు రాళ్ల బండి శ్రీనివాస్ ఐదో వర్ధంతి సందర్భంగా స్థానిక చందర్రావు భవనం వద్ద శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో సుదీర్ఘ కాలం పాటు పాత్రికేయుడిగా కొనసాగిన రాళ్ల బండి శ్రీనివాస్ ఆదివాసీ సమస్యలను వెలికి తీసి ఆలోచింపచేసే కథనాలను రాశారని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను లోతుగా అధ్యయనం చేసి శ్రీనివాస రాసిన కథనాలతో అధికారులు వెంటనే స్పందించే వారిని గుర్తు చేశారు. ఎటువంటి రాజకీయ ఒత్తిడిల కు తలంగ కుండా ప్రలోభాలకు గురికాకుండా నమ్ముకున్న సిద్ధాంతం కట్టుబడి ప్రజా సమస్యలే అక్షరాలుగా రాళ్ల బండి శ్రీనివాస్ జీవిచ్చినంత కాలం తన కలంతో సమాజాన్ని మేలుకొలిపారని అటువంటి శ్రీనివాస్ లేని లోటు ఎవరు తీర్చలేరని మచ్చ అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పాత్రికేయులు సతీష్ బాబు సంతోష్ కుమార్ కిరణ్ రెడ్డి పార్టీ నాయకులు మురళీకృష్ణ రవి తదితరులు పాల్గొని శ్రీనివాస చిత్రపటానికి నివాళులర్పించారు

# ఎందరో మహానుభావుల త్యాగాలతోనే మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**

జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న నాయకులు

ఆత్మకూర్(ఎం) ఆగస్టు 15 పల్లెర్ల గ్రామంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వివిధ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నరేష్ మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి మాజీ వార్డు మెంబర్లు నర్సింహా రెడ్డి వెంకన్న రాజు శ్రీహరి వెంకన్న అండాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ రెడ్డి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం యాదవ సంఘం అధ్యక్షులు వెంకన్న ఉపాధ్యక్షులు ఐలయ్య గౌడ సంఘం అధ్యక్షులు ఆనంద్ ఉపాధ్యక్షులు నర్సింహా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెంకటేశం పద్మశాలి అంగన్వాడీ లో జాతీయ జెండా ఘనంగా ఆవిష్కరించారు. వివిధ పార్టీ నాయకులు గ్రామ యువత కుల సంఘాల నాయకులు మహిళా సంఘం నాయకురాలులు తదితరులు పాల్గొన్నారు

# మెండు రాజమల్లు ను అభినందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.

- మెండు రాజమల్లు కు ప్రశంసాపత్రం అందజేసిన మంత్రి తుమ్మల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**న్యాయవాది మెండు రాజమల్లును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అభినందించారు. లీగల్ సర్వీస్ మెంబర్ గా ఉత్తమ సేవలందించి నందుకు గాను గురువారం కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా మెండు రాజమల్లు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజమల్లు ను జిల్లా జడ్జి అభినందించారు.

# కార్మికుల సమ్మె ఎఫెక్ట్....!

- ప్రభుత్వ ఆసుపత్రిలో పడకేసిన పారిశుధ్యం.
- ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యానికి వస్తే కొత్త రోగాలు....?
- కార్మికుల సమస్యలను పరిష్కరించి ప్రజారోగ్యాన్ని కాపాడాలి
- సిఐటియు కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 15,**ఇప్పటికే పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది లేక ఆపసోపాలు పడుతున్న ప్రభుత్వ వైద్యంపై కార్మికుల సమ్మె మరింత ప్రభావాన్ని చూపిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాల్సిన నాలుగు నెలల వేతనాలు చెల్లించకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ తీరును వ్యతిరేకిస్తూ గత మూడు రోజులు నుండి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. రెండు రోజులకే పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని ప్రతి వార్డులో ఆసుపత్రి మెడికల్ వ్యర్ధాలతో కంపు కొడుతుంది. ఇప్పటికే ఏజెన్సీ వ్యాప్తంగా విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యం కోసం వస్తున్న రోగులకు ఆసుపత్రి వ్యర్థాలతో కొత్త రోగాలు అంటుకుంటాయని ఆందోళన చెందుతున్నారు. ఆస్పత్రి ఆవరణ మొత్తం వ్యర్ధాలతో దుర్వాసనలు వెదజల్లడంతో పాటు దోమలు సైర వ్యవహారం చేస్తున్నడంతో రోగులతో వచ్చిన సహాయకులు సైతం అనారోగ్య బారిన పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఆస్పత్రిలో పనిచేస్తే పారిశుధ్య పేషంట్ కేర్ సెక్యూరిటీ తదితర డిపార్ట్మెంట్లలో కాంట్రాక్టర్ పద్ధతిలో పనిచేసే సుమారు 100 మంది పైచిలుకు కార్మికులు ఒకేసారి సమ్మె బాట పట్టడంతో తలెత్తిన పారిశుధ్య సమస్యను వెంటనే పరిష్కరించక పోతే ఉన్న రోగానికి వైద్యమేమో గాని కొత్త రోగాలు వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కొత్త కాంట్రాక్టర్ వచ్చిన నాటి నుండి వేతనాలు చెల్లించే దాంట్లో గతంలో కూడా అనేకసార్లు ఇదే వైఖరిని అవలంబిస్తే కార్మికుల సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. కార్మికులు వేతనల కోసం సమ్మె కి దిగిన ప్రతి సందర్భంలో అరకొర వేతనాలు చెల్లించి తాత్కాలికంగా కార్మికులను శాంతింప చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారాన్ని చూపటం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే నాలుగు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని మెరుపు సమ్మెలోకి దిగిన కార్మికులు ఈ దఫా కాంట్రాక్టర్ నుండి శాశ్వత పరిష్కారం చూపిస్తే తప్ప సమ్మె విరమించేది లేదని స్పష్టం చేస్తున్నారు.

**కార్మికుల సమస్యలు పరిష్కరించి ప్రజారోగ్యం కాపాడాలి....**

ఎం. బి నర్సారెడ్డి సిఐటియు కన్వీనర్

ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పట్ల కాంట్రాక్టర్ అవలంబిస్తున్న నిరంకుశ వైఖరి ఫలితంగానే ప్రభుత్వాసుపత్రికి ఈ పరిస్థితి ఏర్పడింది. నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ కార్మికుల సమ్మెకు కారణం అయ్యారు. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి ఇటువంటి పరిస్థితి రావడానికి కార్మికులైన కాంట్రాక్టర్ పై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. లేనిపక్షంలో పారిశుధ్య పనులు నిలిచిపోవడంతో తలెత్తే సమస్యలకు అధికారుల బాధ్యత వహించాల్సి ఉంటుంది. కార్మికుల వేతనాల బకాయిల విషయం స్థానిక శాసనసభ్యులకు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తో పాటు డిసిహెచ్ దృష్టికి కూడా తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతోనే ప్రత్యన్యం లేక కార్మికులు సమ్మె బాట పట్టారు. ఆసుపత్రిలో తలెత్తిన పారిశుధ్య సమస్యలను ఆసుపత్రి సుబ్రమణ్యం వెంటనే ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతిని దృష్టికి తీసుకువెళ్లి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేయాలి లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటని మరింతగా ఉధృతం చేస్తాం.

## మదర్ ఎన్జీవో ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**బూర్గంపాడు మండల పరిధిలోని బుడ్డగూడెం ప్రాథమిక పాఠశాల నందు మదర్ ఎన్జీవో వ్యవస్థాపకులు మాగంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రైబల్ విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా విద్యార్థినీ, విద్యార్థులకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ ట్రైబల్ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు గా మదర్ ఎన్జీవో ఎప్పుడు ఉంటుందన్నారు. విద్యాను క్రమశిక్షణతో అభ్యసించి విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు ఈశ్వర్, రవి, గ్రామ పెద్దలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ బేబీ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం బిజెపి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సంబరాలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**భారతీయ జనతా పార్టీ భద్రాచల మండల కమిటీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో జాతీయ జెండాను రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ. ఎగుర వేసే ఆనాటి మహా నాయకుల చరిత్ర బిజెపి నాయకులకు వివరించారు. ప్రతి ఒక్కరు కూడా దేశ ఐక్యత గురించి. దేశ అభివృద్ధి గురించి ధర్మం గురించి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు. సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు. మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న. ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు.పి.సి. కేశవ. మండల ఉపాధ్యక్షులు. సూరత్ సుదర్శన్. యాసారపు నాగమణి. గడ్డం శ్రీహరి. ఓ బి సి మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్. జిల్లా కార్యదర్శి అన్నం హరీష్. యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం సాయి లక్ష్మణ్. మండల కార్యదర్శి. కనసానే శ్రీనివాస్. దురుసోజు పాండురంగా చారి. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు. ముత్యాల చంద్రశేఖర్. గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్. యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ కృష్ణ. ఒగిరాల సాయి ప్రసాద్. జజ్జాడ గిరీష్. అప్పలనాయుడు. అంజి బాలు. రమేష్. బిఎస్ నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లపై సిఎం స్పష్టత అడిగితే దురుసుగా ప్రవర్తిస్తూ అరెస్టు చేస్తారా.

అక్రమ అరెస్టుల్ని ఖండించండి. ఇల్లందు సిఐ సత్య నారాయణను సస్పెండ్ చేయాలి:న్యూడెమోక్రసీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,**
సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపనకి గులకలపల్లి మండలం పూసగూడెం వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏజెన్సీ మండలాల పై సీతారామ ప్రాజెక్టు నీళ్లపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ బహిరంగ లేఖలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు, ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు ఐ ఎఫ్ టివి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు సారంగ పాణిలను అక్రమంగా అరెస్టు చేసి ఇల్లందు సీఐ సత్యనారాయణ దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భ సలాడాన్ని ఖండిస్తూ పాల్వంచలోని వనమా కాలనీలో నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు అధ్యక్షత వహించగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహా కార్యదర్శి గౌని నాగేశ్వరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పుట్టిల్లే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని గోదారి జలాలను ఉపయోగించుకునే హక్కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే ఉందని అలాంటిది ముగ్గురు మైదాన మంత్రులు ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి కలిసి కార్పొరేషన్ న్యాయ సూత్రాలను జల సూత్రాలను రాజ్యాంగ హక్కుల్ని తుంగలో తొక్కుతూ ఏజెన్సీని బొందల గడ్డగా మార్చుతూ మైదాన ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రుల బాగోతం పై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ లేఖ వేసి అని ప్రచారం నిర్వహిస్తుందని వారన్నారు. ముఖ్య మంత్రి అపాయింట్మెంట్ కోసం ఎంత ప్రయత్నం చేసిన జిల్లా అధికారులు ఇవ్వకపోగా ఈరోజు మా నీళ్లు మాకు కావాలని ఏజెన్సీలో ఆదివాసీలకు నీళ్లు ఇచ్చినా గాని తరలించ పోవాలని డిమాండ్తో ఇల్లందులో నిరసన కార్యక్రమం చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుల్ని అక్రమంగా అరెస్టు చేసి సిఐ సత్యనారాయణ అత్యుత్సాహం ప్రదర్శించాడు లక్షలాదిమంది ప్రజలకు వారధిగా వారి తరపున గొంతుకై నినదించే కామ్రేడ్ మదన్న, తుపాకుల నాగేశ్వరరావు,సారంగపాణి తోడేటి నాగేశ్వర రావు లను అక్రమంగా అరెస్ట్ చేశారు అంతేకాకుండా వీరిని అసభ్య పదజాలాలతో తిడుతూ దురుసుగా ప్రవర్తించిన సిఐ సత్యనారాయణ సస్పెండ్ చేయాలని కోరుతున్నాం.తక్షణమే సీతారామ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ముగ్గురు మంత్రులు ఈ జిల్లా నలుగురు ఎమ్మెల్యేలు స్పష్టమైన హామీ ఇచ్చినాకనే ప్రారంభోత్సవం చేయాలని లేకుంటే భవిష్యత్తులో దశలవారే ఆందోళన చేస్తామని పిలుపునిచ్చారు అక్రమంగా అరెస్టు చేసిన నాయకులని విడుదల చేయాలని వారు కోరారు జిల్లాలో అరెస్టు చేసిన అన్ని రాజకీయ పార్టీల,వ్యవసాయ సంఘ నాయకులను విడుదల చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ రాజేష్ బీమా విక్కు భాను చందర్ లక్ష్మి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## 24వేల రూపాయల స్కాలర్ షిప్ ను అందజేసిన కేనెరా బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఎం.జోత్స్న.

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**స్థానిక ఎన్టీఆర్ నగర్ హైస్కూల్లో మెరిట్ సాధించిన విద్యార్థినీలు యనమాల కార్తీక, ఎస్.అక్షయ, ఐ.హాసిని, కే.కీర్తి, కే.భావన, ఐ.ప్రవల్లిక లకు రూ.24వేల విలువైన స్కాలర్ షిప్ ను సత్తుపల్లి కేనెరా బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఎం.జోత్స్న గురువారము అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు వీర్ల సరోజిని, సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ చాంద్ పాషా, రామకృష్ణ, ఉపాధ్యాయులు కృష్ణారావు, సత్యనారాయణరెడ్డి, పద్మావతి, ఇందిర, పద్మజ, యుగంధర్, హరిలాల్, కంభంపాటి




వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎంపీ రఘురాం రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి,ములకలపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి గురువారం ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన రేవంత్ రెడ్డికి హెలిపాడ్ వద్ద పుష్పగుచ్ఛమిచ్చి శాలువా కప్పారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి



ప్రాజెక్టు వద్దకు వెళ్లారు.

## ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

- "సీతారామ"పై బీఆర్ఎస్ వి పచ్చి అబద్ధాలు
- ముగ్గురు మంత్రుల నేతృత్వంలో విస్తృత అభివృద్ధి
- ఖమ్మం ఎంపీ రామసహాయ%శీ% రఘురాం రెడ్డి
- కూసుమంచిలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ



**సికే న్యూస్ ప్రతినిధి,కూసుమంచి:** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీలను ఆచరణలో పెట్టామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి వైరాలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రుణమాఫీని అసలు పట్టించుకోనే లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ ఏడు నెలల కాలంలోనే ఎంతో చేసిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యమని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ 80 శాతం వారే పూర్తి చేసినట్లుగా చెబుతున్నారని, అవన్నీ పచ్చి అబద్దాలని ఎంపీ రఘురా%శీ% రెడ్డి విమర్శించారు. రూ.19వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ పాలనలో చేపడితే వారు ఖర్చుపెట్టింది కేవలం రూ.7వేల కోట్లేనని, ఆ తర్వాత నిధులను కేటాయించి పనులు పూర్తిచేయిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉంటుందో, కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కాంగ్రెస్ పై నమ్మకంతో ప్రజలు పట్టం కట్టారని, బీఆర్ఎస్ వారు కాస్త ఓపిక పట్టి తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడాలని సూచించారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రివర్యులు ఉభయ జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ రఘురా%శీ% రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో..: మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, శ్రీనివాస్ నాయక్, కొప్పుల అశోక్, నాయకులు శ్రీనివాసరెడ్డి, హాఫీజుద్దీన్, కొడాలి గోవిందరావు, జొన్నలగడ్డ రవి, కొప్పుల చంద్రశేఖర్, బజ్జూరి వెంకటరెడ్డి, వెన్నపూసల సీతారాములు, భీష్మా చారి, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బారి వీరభద్రం, పెంద్ర అంజయ్య, వినోద, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో మువ్వన్నెల రెపరెపలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**




78 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు భవన సముదాయంపై జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు జి. భానుమతి, ఏ. సుచరిత, కే. సాయి శ్రీ, వి. శివనాయక్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు ఎమ్మెస్సార్ రవిచంద్ర ఎండి సాధిక్ పాష, దూదిపాల రవికుమార్ ఎస్ ప్రవీణ్ కుమార్, నల్లమల ప్రతిభ, ఏజీపీ గణేష్ బాబు, పబ్లిక్ ప్రాసి క్యూటర్లు పోసాని రాధాకృష్ణమూర్తి, వెలగల నాగిరెడ్డి, రావి విజయకుమార్, పివిడి లక్ష్మి, ఎం లావణ్య, విశ్వశాంతి , సీనియర్ జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు. అనంతరం ఆటల పోటీలలో గెలిచిన న్యాయ మూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు,ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కు బహుమతుల ప్రధానం చేశారు.

## టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు ఆధ్వర్యంలో 78 స్వాతంత్ర దినోత్సవం వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**
టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు ఆధ్వర్యంలో 78 స్వాతంత్ర దినోత్సవాన్ని స్థానిక టీఎన్జీవోస్ కార్యాలయం భద్రాచలం నందు జండా ఎగర వేసి ఉద్యోగస్తులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ గగ్గురి బాలకృష్ణ మాట్లాడుతూ ఎందరో మహాను భావులు వారి ప్రాణ త్యాగాల ఫలితంగానే ఈ స్వాతంత్రం సిద్ధించిందని, అట్టి మహనీయులను సందర్భోచితంగా గుర్తుంచు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరుడి పై ఉన్నదని తెలియజేస్తూ... భావితరాల వారికి,వారి యొక్క ఔన్నత్యాన్ని, నిస్వార్థ స్వాతంత్ర ఉద్యమాల్ని గురించి తెలియజేయాల్సిన అవసరం అందరి పైన ఉన్నదని తెలుపుతూ.. ప్రజలందరి కీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు అపర్ణ గాంధీ లింగమూర్తి అంజిబాబు హరి శ్యామల శ్రీనివాస్ బాలకృష్ణ సాదిక్ పాషా కృష్ణవేణి వెంకటరమణ కుమారి అన్వర్ ప్రవీణ్ పాపారావు శ్రీనివాస్ రాజ్యలక్ష్మి తదితరులు తో పాటు వివిధ శాఖల ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

### 100 అడుగుల జాతీయ జండా ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్ట డాక్టర్ మట్టా దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్.





**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ నందు గల 100 అడుగుల జాతీయ జండా ను నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘవయ్య దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆవిష్కరించి, గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు ఘనంగా స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసినరు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్,సత్తుపల్లి, వేంసూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, యూత్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ పి.వి.ఆర్ మురళీమోహన్ జెండా ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలం మన నేటి స్వాతంత్ర్యమని, ఆ వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి విద్యార్థి తమ అభివృద్ధితోపాటు ఈ దేశ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు.

జెండా ఆవిష్కరణ తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో భరతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి, గాంధీ తాత, చాచా నెహ్రు, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ మొదలకు వీరుల రూపాలలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత , హై స్కూల్ డీన్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జీలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా పెండింగ్ ప్రాజెక్టు ల పూర్తికి అత్యధిక ప్రాధాన్యతనిస్తాం.

- సిఎం రేవంత్ రెడ్డి.
- ఉమ్మడి ఖమ్మం జిల్లా పెండింగ్ ప్రాజెక్టు ల పూర్తికి అత్యధిక ప్రాధాన్యతనిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెం లోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తొలి పంప్‌హౌస్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురం లో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్ల అధికారంలో ఉండి అప్పటి ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని.. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళ్ళు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించాం.

పదేళ్ల అధికారంలో ఉండి అప్పటి ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదు. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదు. మంత్రి తుమ్మల పై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కమీషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80, 60,40,20 శాతం పూర్తయిన ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హడావిడి ఉన్నా సీఎం రేవంత్ సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం కోసం వచ్చారు.. గత ప్రభుత్వం 8 వేల కోట్లు ఖర్చు పెట్టారు. పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం మా ప్రభుత్వం పట్టుదలగా చేపట్టింది.. యాతాలకుంట టన్నెల్ పూర్తి చేస్తే సత్తుపల్లి ట్రంక్ పరిధిలో ఆయకట్టుకు గోదావరి జలాలు చేరతాయి ..

జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే పాలేరు కు గోదావరి జలాలు.. రైతు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ శ్రీ రామచంద్రుడు పాదాల వద్ద ప్రకటన చేసారు అది నిజం చేస్తూ వైరా సభ.. నాగార్జున సాగర్ నీళ్ళు రాని పక్షంలో గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టుకు నీరు.. తక్కువ సమయంలో 70 రోజుల్లో వైరా లింక్ కెనాల్ పూర్తి చేశాం..ఓ పక్క సాగుకు జీవంగా సాగునీళ్లు మరోపక్క రైతుకు ఊతంగా రైతు రుణమాఫీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుంది అని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు సకాలంలో పనిచేస్తాం. మేము నీళ్ళు చల్లు కోవడానికి రాలేదు.. ప్రభుత్వం అంటే నిరంతర అభివృద్ధి ప్రక్రియ అని తెలిపారు మాటల తో చేసే రాజకీయాలకు విలువ లేదు.కేసీఆర్ హరీష్ ఎందుకు నిధులు కేటాయించలేదు.. నారాజకీయ జీవిత కల సీతారామ ప్రాజెక్ట్. సీఎం రేవంత్ సహకారం తో సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం...

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతం నుంచి కృష్ణా పరీవాహక ప్రాంతం కు నీళ్ళు తరలించే ప్రాజెక్ట్ కాంగ్రెస్ పేటెంట్..

గత ప్రభుత్వం డీ.పీ.అర్ చూస్తే 39 శాతం పనులు చేసారు.. కమీషన్ల కోసం మోటార్లు పెట్టారు.. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వలేదు. 80 వేల పుస్తకాలు చదివిన పెద్దాయనకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో రిజర్వాయర్ నిర్మాణం చేయలేదు.తన చేతుల మీద శంకుస్థాపన చేసిన రోళ్లపాడు ను గత ప్రభుత్వం లో పెద్దాయన పక్కన పెట్టారు అని పేర్కొన్నారు.

## రైతు సంఘ నాయకులకు ముందస్తుగా అరెస్ట్ చేసిన జూలూరుపాడు పోలీసులు




**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :**

గోదావరి జలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మరియు జూలూరుపాడు మండలానికి కేటాయించాలని ఎటువంటి పిల్ల కాలువలు తీయకుండా సీతారామ ప్రాజెక్టు ప్రారంభాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం దుర్మార్గమని కేవలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాని జూలూరుపాడు మండలాన్ని ఎడారిగా మార్చి ఖమ్మం జిల్లా మంత్రులు తమప్రాంతాలకు గోదావరి జలాలను తరలించాలని దురుద్దేశంతో యుద్ధ ప్రాతిపదికన రైతులకు కనీసం భూసేకరణ డబ్బులు ఇవ్వకుండా కాలువలు తీసి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను తరలించడం దుర్మార్గమని ఈ ప్రాంత రైతుల సమస్యలను గోదావరి జలాల దోపిడీని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడానికి వెళుతున్న రైతు సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గోదావరి జలాలు జూలూరుపాడు మండలానికి కేటాయించాలని రైతు సంఘం నాయకుల్ని తక్షణమే విడుదల చేయాలని ఏన్కూర్ కాలువకు వెళ్లే సీతారామ కాలువ దగ్గర నిరసన తెలియజేసి జూలూరుపాడు మండల హెడ్ క్వార్టర్ లో రాస్తారోకోతో నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకత్వాన్ని అరెస్టు చేసి జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది

## ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో 300 దుప్పట్లు పంపిణీ.




ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ పిలుపు మేరకు.

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ పిలుపు మేరకు 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య నాయకులు వందనపు సత్యనారాయణ ( గ్యాస్ సత్యనారాయణ ) ఆర్యవైశ్య నాయకులు,సభ్యులు ఆధ్వర్యంలో 300 దుప్పట్లు , 300 టవళ్లు ను తమ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిరుపేదలకు అందజేయడానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లకు అందజేసినారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా కార్యాలయానికి తాళాలు

- మమ్మల్ని ఎవరు ఏం చేస్తారని అహంకారమా
- స్వతంత్ర వేడుకలు చేస్తే వచ్చేది ఏముందిలే అనే ఆలోచన






**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జూలూరుపాడు 78వ స్వతంత్ర దినోత్సవం రోజు జూలూరుపాడు మండల తపాల కార్యాలయానికి రాని స్వతంత్రం ఎగరని జాతీయ జెండా కనిపించని సంబంధిత అధికారులు

ఎందరో మహనీయులు ప్రాణ త్యాగాలు చేసి భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చి స్వేచ్ఛ సమానత్వం కల్పించిన రోజు ఆగస్టు 15 తారీకు ఈరోజు భారతదేశ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగరవేసి ఎంతో ఘనంగా జరుపుకుంటారు కానీ జూలూరుపాడు మండల తపాలా కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి వేడుకలు జరపకపోవడం జాతీయ జెండాకే అవమానకరమని ప్రజలు అంటున్నారు అదేవిధంగా ఉప తపాలా కార్యాలయాల్లో పని చేసేటటువంటి వారు కూడా మండల కేంద్రంలో ఉన్న తపాలా కార్యాలయానికి వచ్చి స్వతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకోవాసింది పోయి మండల కేంద్రంలో ఉన్న ఉద్యోగులే నిర్లక్ష్యం చేస్తే వారు ఎలా వచ్చి స్వతంత్ర వేడుకల్లో పాల్గొంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు

ఏది ఏమైనాప్పటికీ మరల జాతీయ జెండాకి అవమానం జరగకూడదు అని కొందరు ప్రజలు అంటున్నారు

## కంచనపెల్లి పాఠశాలలో 78వ స్వాతంత్రం దినోత్సవం జెండా వేడుకలు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో 78వ స్వతంత్ర దినోత్సవ జండా కార్యక్రమము వైభవంగా పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు జక్కా వెంకట్ రెడ్డి దేగల అంజయ్య యాదవ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొని జెండా ఆవిష్కరణ వైభవంగా నిర్వహించారు. తదనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేగల అంజయ్య వారి ఆధ్వర్యంలో.

దేగల అంజయ్య నాన్న గారి జ్ఞాపకార్థం వారి అన్న గారి జ్ఞాపకార్థం స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

స్కూల్ హెడ్ మాస్టర్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామంలోని పెద్దలు ఇంకా ఎవరైనా ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు బహుమతులను విద్యార్థిని విద్యార్థులకు అందజేయాలని కోరినారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జూలూరుపాడు: మండలం లోని సాయి ఎక్సలెంట్
- జెండా ఎగరవేసిన ప్రిన్సిపల్ శారదా దేవి



**సికే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాఠశాలలో 78వ స్వతంత్ర దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శారదాదేవి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ విద్యను అందిస్తూ పేద పిల్లలకు అదే విధంగా అన్ని రకాల వర్గాలకు అన్ని కాంపిటీటివ్ ఎగ్జామ్స్ నిర్వహించి ఇక్కడ మంచి విజయం అందించడం జరుగుతుంది. నవోదయ గురుకులంలో అత్యంత ఫలితాలు సాధించి సాయి ఎక్సలెంట్ అనేది మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో పేరు తెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని కాంపిటేటివ్ ఎగ్జామ్స్ సరళమైన పద్ధతి ద్వారా విద్యార్థులకు నేర్పిస్తూ సీట్లు సాధించుట నవోదయ గురుకుల సీట్లు సాధిస్తూ పేద విద్యార్థులకు వెన్నెముకల నడిపిస్తూ మంచి విద్యాబుద్ధులు క్రమశిక్షణ అదే విధంగా ఉన్నత విలువలను పెంపొందించి ముందుకు సాగుతూ ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శారదా దేవి కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ పుల్లారావు డైరెక్టర్ హుస్సేన్ శివకుమారి స్కూల్ ఇన్చార్జ్ సరిత ఉపాధ్యాయుల బృందం అనిత నబీన జమున దుర్గాభవాని సాహితీ శ్రావణి సరిత హరిత శ్రీలత ప్రశాంతి మహేశ్వరి ప్రియాంక నవ్య సుజాత కుమారి %ఎ%.కుమారి రాంకుమారు రాంబాబు అఖిల అరుణ మహేశ్వరి కృష్ణయ్య భాను ఆరెంపి ప్రవలిక శాంతమ్మ భారతమ్మ గ్రామ పెద్దలు సాయిల నాగేశ్వరరావు భాస్కరరావు రమేష్ మహేష్ లింగారావు నరేష్ వెంకన్న మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా షాద్ నగర్ ఏసీబీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఏసిపి రంగస్వామి..!
- మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం ఏసిపి రంగస్వామి..
- పేద విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ఏసీబీ రంగస్వామి



**సి కే న్యూస్ : ఆగస్టు 15 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: మహనీయుల ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని షాద్ నగర్ ఎసిపి రంగస్వామి కోరారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా షాద్ నగర్ ఏసిపి కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసిపి రంగస్వామి మాట్లాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రాణాలకు తెగించి పోరాటాలు చేసి దేశ స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం పేద విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ విజయ్ కుమార్, రూరల్ సిఐ సత్యనారాయణ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# "ఘనంగా నాగులపల్లిలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు"

- విద్యార్థులు క్రీడల్లో రాణించాలి"
- "స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు క్యారం బోర్డ్, స్కిప్పింగ్ బాల్, రింగ్ బాల్ ప్రదానం
- స్పాన్సర్ చేసిన గడిగెల కిరణ్ గౌడ్...



**సి కే న్యూస్ :ఆగస్టు 15:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ యువకుడు గడిగెల కిరణ్ గౌడ్ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు క్రీడకు సంబంధించినబీ క్యారం బోర్డ్, స్కిప్పింగ్ బాల్, రింగ్ బాల్, పంపిణీ చేశారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు నందిమల రాములు గౌడ్ , గడిగెల పాండు గౌడ్ , బన్నె నారాయణ, ఎన్. గోపాల్ రెడ్డి , కుమార్ గౌడ్ , టి. వెంకటేష్, బౌరయ్య, ఎన్ వెంకట్ రెడ్డి ,కృష్ణయ్య, గ్రామ మాజీ వార్డు సభ్యులు, ఎన్. అశోక్ రెడ్డి, బీ. కుమార్, వి. కుమార్ అంగన్వాడీ ఉపాధ్యాయులు, లతా రెడ్డి, గీత, మహిళా సంఘం నాయకురాలు అరుంధతి రెడ్డి, గ్రామ యువకులు కిరణ్ గౌడ్ , శేఖర్ , నర్సింహ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

# మహనీయుల త్యాగ ఫలం స్వాతంత్ర భారతం..

- ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,** భద్రాచలం పట్టణం నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ తెల్లం వెంకట రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.. అనంతరం వారు మాట్లాడుతూ, భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఆనాడు ఎందరో మహానుభావులు పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు..ఎందరో అమరవీరుల త్యాగాల పోరాట ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర ఫలాలు దేశం నలువైపులకు చేరాలని అన్నారు.. మన దేశంలో ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఆనాటి స్వాతంత్రం సమరయోధుల త్యాగాల ఫలితమే,దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన పోరాట యోధులను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు..

ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి.శ్రీనివాస రావు, పీసీసీ సభ్యులు బుడగం. శ్రీనివాస్,సీనియర్ నాయకులు,మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల. శ్రీనివాస రెడ్డి సీనియర్ నాయకులు అడబాల, వెంకటేశ్వర రావు,బంధం. శ్రీనివాస్ గౌడ్, సరేళ్ళ. నరేష్ ,తమ్మల్ల. వెంకటేశ్వర రావు ,సేవాదళ్ మండల అధ్యక్షులు శీలం. రామ్మోహన్ రెడ్డి , శేషు ,బత్తుల. సాంబయ్య బలుసు. సతీష్ ,రత్నం. రమాకాంత్ గారు,బత్తుల. తిరుపతయ్య మాజీ ఎంపీపీ శాంతమ్మ ,మహిళా కాంగ్రెస్ నాయకులు పీ సరిత జయ ,హసీమ వసీమ ,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

జండా ఆవిష్కరణ అనంతరం భద్రాచలం నందు గల సరస్వతి సిస్మందిరం నందు గల పిల్లలుకూ మిఠాయిలు పంపిణీ కార్యక్రమం చేశారు.

# షాద్ నగర్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా

- జెండా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- మహనీయులకు నివాళులర్పించిన వివిధ కార్యాలయ అధికారులు మరియు పట్టణ ప్రముఖులు



**సీ కే న్యూస్ :** షాద్ నగర్ పట్టణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని ఎంపీడీవో, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, తాసిల్దార్, ఆర్డిఓ, ఎస్ టి ఓ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వ్యవసాయ మార్కెట్ యార్డు తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాను అధికారులు ఎగురవేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతోపాటు స్మరించుకున్నారు. మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఫరూక్ నగర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద వివిధ రాజకీయ పార్టీల నాయకులు చేరుకొని జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. చిన్నారులు ప్రదర్శించిన పలు నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అక్కడి నుండి తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను తాసిల్దార్ ఎగురవేశారు. దాంతో షాద్ నగర్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆర్డిఓ వెంకట మాధవరావు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి మహనీయులు చేసిన సేవలను స్మరించుకున్నారు. నేటి యువత దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నేటి యువత రేపటి పౌరులు అని, ప్రతి ఒక్కరు దేశానికి ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, బాబర్ ఖాన్, రఘునాయక్, బిజెపి నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 217వ బి ఎన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,** 217వ బి ఎన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సంయుక్తంగా 217వ కార్ప్స్ హెడ్ క్వార్టర్స్ కొంటా ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి "78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని" ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథి సూరజ్ పాల్ వర్మ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) రేంజ్ కొంటా జాతీయ పతాకాన్ని గౌరవ వందనంతో ఎగురవేశారు. ముఖ్య అతిథి హాజరైన సైనికులను ఉద్దేశించి స్వాతంత్ర్య దినోత్సవం మరియు స్వాతంత్ర్య మహోత్సవం మరియు ప్రతి ఇంటిలో త్రివర్ణ పతాకం గురించి ప్రసంగించారు మరియు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ రకాల పతకాలు పొందిన వారి పేర్లను కూడా తెలియజేశారు మరియు హాజరైన సైనికులందరి కీ అభినందనలు తెలిపారు. శక్తి కోసం మంచి పని కోసం పని చేయడానికి మరియు పతకం పొందడానికి. ఈ సందర్భంగా విజయ్ శంకర్ కమాండెంట్ -217 బిఎన్ కెఆర్పి, అమితవ్ సాహు (సీనియర్ మెడికల్ ఆఫీసర్), అరవింద్ పి. ఆనంద్ (సెకండ్ కమాండింగ్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేషన్), వీరేందర్ కుమార్ (సెకండ్ కమాండింగ్ ఆఫీసర్, పారా), కిరణ్ కుమార్ ( అసిస్టెంట్ కమాండెంట్) మరియు హితేష్ ప్రదాన్ (అసిస్టెంట్ కమాండెంట్)తో పాటు సబార్డినేట్ అధికారులు మరియు సైనికులు కూడా పాల్గొన్నారు.

# ఫరూక్ నగర్ మండల్ ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పాల్గొన్న జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్




**సి కే న్యూస్ : ఆగస్టు 15 :** ఫరూక్ నగర్ మండల్ ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోనీ ఫోటో భవనంవద్ద షాద్ నగర్ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యి జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవితేజ, ఉపాధ్యక్షులు జహీర్, ప్రధానకార్యదర్శి రాజు, కోశాధికారి విజయ్, కుటుంబ భరోసా ఇంచార్జ్ సిరాజ్,ప్రచారకార్యదర్శి శివ,మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు శీను, శేఖర్ గౌడ్, కవిత స్టూడియో శ్రీశైలం, బాలుయాదవ్, స్వాతి శివ, గంగాధర్,జుట్టు అనిల్,రాముగౌడ్,శేఖర్ మిక్సింగ్, కుమార్ మిక్సింగ్, గోపాల్ నాయక్, రాము నాయక్ ఎఫ్ఎక్స్ 3, బాలరాజ్, సంతోష్, నాని, పవన్ మిక్సింగ్, మహేందర్, ఆనంద్, శివలింగం, పీర్ల గూడా సురేష్, ఎన్ ఆర్ స్టూడియో మహేందర్ మరియు షాద్ నగర్ ఫరూక్ నగర్ మండలలోని ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు వృత్తి నైపుణ్యంతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.

జై ఫోటోగ్రాఫర్ ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలి

# షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు



**సికే న్యూస్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ భాగ్యనగర్ కాలనీలో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**సికే న్యూస్ :** 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భాగ్యనగర్ కాలనీలో ఉద్యమకారులు మేకల వెంకటేష్ జెండా ఆవిష్కరించినారు, ఎండి రహీం పూజా కార్యక్రమాలు నిర్వహించారు భాగ్యనగర్ కాలనీ వాసులు పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులను గుర్తు చేశారు. కార్యక్రమంలో తంగేడి పల్లి శంకర్, కత్తి చంద్రశేఖర్ అప్ప, కిరాణం ప్రవీణ్, సుదర్శన్ గౌడ్, కొండ రెడ్డి సార్, వేణుగోపాల్ నాయుడు, కటిక రాజు, మహిమూద్ ప్రశాంత్ రెడ్డి, కేశవులు, ప్రవీణ్ గౌడ్, సురేందర్ రెడ్డి, తంగేడి పల్లి వెంకటేష్, శివ, నరేష్,చెట్ల బాలరాజ్,తంగేడి పల్లి వెంకటేష్,రాములు కృష్ణ నాయక్ ,మురళికృష్ణ ఈసుబ్,శివ,సత్యం,నారాయణ,కాసిం,సురేందర్ గౌడ్,జయమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం పూసుగూడెం లో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను రైతాంగానికి అంకితం చేయడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి హెలిపాడ్ వద్ద టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు.